నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

సోమవారం 25 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 25, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES



**నేడే క్రిస్మస్**

అబిడ్స్ బొగ్గులకుంటలోని సెయింటనరీ వెస్లీ చర్చిలో యేసు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే చిత్రం

8




*తెలంగాణ భవన్ వేదికగా వివరించిన కేటీఆర్*



# మహానగరంపై మన ముద్ర

హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదిద్దుకునేలా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో బలమైన పునాదులు పడ్డాయి. కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న పాలనాపరమైన సంస్కరణలు, అభివృద్ధి విధానాలు నగర రూపురేఖలనే మార్చేశాయి. చిత్తశుద్ధి, దూరదృష్టి, అన్నింటికంటే మించి స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వంలో మహానగరంలో చెక్కు చెదరని ఆస్తులను సృష్టించారు. అదే సమయంలో సంపదను పెంచి అంతర్జాతీయంగా పెట్టుబడులకు స్వర్గధామంగా నిలిపారు. ఇది మన నగరం అనే అంకితభావంతో పనిచేసిన కేసీఆర్ నాయకత్వాన్నే గ్రేటర్ ఓటర్లు కోరుకుంటూ తన తీర్పును ప్రకటించారు. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం సమర్పించిన శ్వేతపత్రానికి బదులుగా హైదరాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని తెలంగాణ భవన్ వేదికగా ఆదివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'స్వేదపత్రం' విడుదల చేశారు. సమగ్ర అంకెలతో వివరించిన కేటీఆర్ మాటలను గ్రేటర్ వాసులు టీవీలు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోయి వీక్షించారు. స్వేదపత్రంను అభినందిస్తూ పలువురు సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

- సిటీబ్యూరో, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..



**పెట్ స్టార్**

నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఆదివారం జరిగిన పెట్‌కార్నివాల్‌లో సందడి చేసిన శునకం



8

## గ్రేటర్ గజ గజ

జూబ్లీహిల్స్, డిసెంబర్24 : గ్రేటర్‌ను చలి పులి వణికిస్తుంది. అత్యల్పంగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో చలి విజృంభిస్తున్నది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15.1 డిగ్రీలు, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 28.4 డిగ్రీల సెల్సియస్ ఉండగా, గాలిలో తేమ 46 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు వెల్లడించారు.